భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

22, సెప్టెంబర్ 2026, మంగళవారం భారత్ సమాచార్

నర్సాపూర్‌లో విదేశీ ఉన్నత విద్యా సదస్సు.. పాస్‌పోర్ట్ మేళా



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఉన్న అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)లో గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ఫౌండేషన్ (జీఈసీఎఫ్) సమన్వయంతో 'విదేశీ ఉన్నత విద్యా సదస్సు—పాస్‌పోర్ట్ మేళా' నిర్వహించారు. బీవీఆర్ఐటీ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్మనీ, ఫ్రాన్స్, కెనడా, అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, స్వీడన్ తదితర దేశాలకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ ప్రతినిధులతో నేరుగా సంభాషణ

ఈ సదస్సులో విద్యార్థులు వివిధ దేశాలకు చెందిన విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో నేరుగా మాట్లాడి ఉన్నత విద్యకు సంబంధించిన పలు అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆయా విశ్వవిద్యాలయాల్లో అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, ప్రవేశ అవకాశాలు, విదేశీ విద్యా విధానాలు, ఉన్నత విద్యకు సంబంధించిన ఇతర అంశాలపై ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

పి.ఎఫ్.హెచ్. యూనివర్సిటీ, నియోమా బిజినెస్ స్కూల్, షులిచ్ స్కూల్ ఆఫ్ బిజినెస్, యూనివర్సిటీ ఆఫ్ యూటా–సాల్ట్ లేక్ సిటీ, కెక్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్, లండన్ సౌత్ బ్యాంక్ యూనివర్సిటీ, ఎమ్లియోన్ బిజినెస్ స్కూల్, క్వీన్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్, ఎడిత్ కోవన్ యూనివర్సిటీ, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, యోంకోపింగ్ యూనివర్సిటీ, క్లార్క్‌సన్ యూనివర్సిటీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యక్రమాలు

శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ కె.వి. విష్ణు రాజు ఉన్నతమైన ఆలోచనలతో విద్యార్థులకు ఏది అవసరమో, ఏది ఉపయోగకరమో గుర్తించి, వారి భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని బీవీఆర్ఐటీ డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే తెలిపారు.

ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోని పలు ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్యా

అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న శ్రీ కె.వి. విష్ణు రాజుకు, అలాగే డా. కె. లక్ష్మీ ప్రసాద్, డా. సంజయ్ దూబేలకు కృతజ్ఞతలు తెలిపారు.

పాస్‌పోర్ట్ దరఖాస్తుపై అవగాహన

ఈ సందర్భంగా నిర్వహించిన పాస్‌పోర్ట్ మేళాలో పాస్‌పోర్ట్ ప్రాధాన్యం, దరఖాస్తు చేసుకునే విధానం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విదేశీ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు పాస్‌పోర్ట్ మేళా ద్వారా అవసరమైన సమాచారాన్ని అందించారు.

© 2026 Bharath Samachar